TELANGANA
RESOURCE CENTRE

"CHANDRAM" 490, St.No.11, Himayatnagar, Hyderabad-29 Mobile: 9030626288
E-mail: trchyd@gmail.com Website: www.trchyd.org

**01.02.2014**

**హైద్రాబాద్**

# టిఆర్‌సి చర్చ ప్రెస్ నోట్

తెలంగాణ రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో **08.02.2014,** శనివారం సాయంత్రం హిమాయత్‌నగర్ లోని చంద్రం భవన్‌లో ఈ వారం **"ఢిల్లీ పరిణామాలు–పార్లమెంటులో తెలంగాణ బిల్లు రూపురేఖలు"** అనే అంశంపై 108వ చర్చా కార్యక్రమం జరిగింది.

ఈ చర్చా కార్యక్రమంలో శ్రీ పాశం యాదగిరి, సీనియర్ జర్నలిస్ట్, శ్రీ తడకమళ్ళ వివేక్ , తెలంగాణ హిస్టరీ సొసైటీ, ప్రొ. జి. లక్షణ్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫిలాసఫీ, ఉస్మానియా యూనివర్సిటీ, శ్రీమతి కాకర్ల సజయ, జాయింట్ సెక్రటరీ, అన్వేషి, మరియు కేరింగ్ సిటిజన్స్ కలెక్టివ్ (సిసిసి) కో–ఆర్డినేటర్, శ్రీ పి. నిరూప్ రెడ్డి, కన్వీనర్, ఎన్ఎఫ్ఎన్ఎస్, శ్రీ రాజా బుందెల, బుందేల్‌ఖండ్, ప్రెసిడెంట్, ఎన్ఎఫ్ఎస్ఎన్ .... వక్తలుగా పాల్గొన్నారు.

జివొఎంలో జరిగినంత లోతైన చర్చ అసెంబ్లీలో జరుగుతుందని అనుకోవడంలేదని, 294 పేజీల బిల్లులో 182వ పేజీ నుంచి చాలా సవరణలు ఉన్నాయి. ఇందులో గతంలోని సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పులను చెప్తూ, పోలవరంను ప్రధానంగా తీసుకుంటున్నారు. ఈరోజు భద్రాచలం డివిజన్‌లో కొన్ని ప్రాంతాలను సీమాంధ్ర (కొత్త ఆంధ్రప్రదేశ్) రాష్ట్రానికి ఇస్తూ తప్పనిసరిగా పోలవరంను నిర్మించాలని నిర్ణయం తీసుకున్నట్లుగా కన్పిస్తుంది. దానివల్ల తెలంగాణ ఆదివాసీలకు తీరని నష్టం జరుగుతుంది. అంతేకాక ఢిల్లీలోని ఎపి భవన్‌ను వాళ్ళకే ఇస్తున్నట్లుగా పేర్కొన్నారు. అయితే ఉద్యోగాల విషయంలోను, న్యాయ వ్యవస్థలోను తెలంగాణకు నష్టమే జరుగుతుంది. సెక్షన్స్ విషయంలో జనాభా ప్రాతిపదికన తీసుకోవడం తెలంగాణకు నష్టమే. అంతేకాక రాష్ట్ర విభజన తర్వాత 45 రోజుల్లో ఆంధ్రప్రదేశ్ రాజధాని నిర్ణయిస్తాం అన్నారు కానీ ఇప్పుడు 6 నెలల తర్వాత నిర్ణయిస్తాం అంటున్నారు. ఏది ఏమైనా తెలంగాణ ప్రజలు ఎన్నిసార్లు ప్రశ్నించినా 10 సం॥ ఉమ్మడి రాజధానిని తగ్గించడంలేదు. పబ్లిక్ సర్వీస్ కమీషన్ మాత్రం కొత్తగా ఏర్పడుతుంది. ఉన్నత విద్యకు సంబంధించిన కామన్ ఎంట్రన్స్ 10 సం॥ కొనసాగుతుంది అనే విషయాలు ఉన్నాయి. గవర్నర్ అధికారాలు, ఉద్యోగాలు, పెన్షన్స్, న్యాయ వ్యవస్థ, ఉన్నత విద్య, ఆదివాసి ప్రాంతాలు మొ॥ వాటిలో తెలంగాణకు తీరని నష్టం జరుగుతుంది. కాబట్టి తెలంగాణ సాధించిన తర్వాత కూడా పోరాటం కొనసాగించాలి. తెలంగాణ ఇస్తున్నాం అనే పేరుతో మొత్తం తెలంగాణకు అన్యాయం జరుగుతుంది. కేంద్రం సీమాంధ్రుల లాబీయింగ్‌కు పూర్తిగా సహకరిస్తుంది. దీనికి మనం తప్పనిసరిగా ఉద్యమించాల్సివస్తుంది. వాస్తవంగా ఆర్టికల్ 18 ప్రకారం బిల్లును పార్లమెంట్ తయారు చేయాలి. కానీ జివొఎం తయారు చేసింది. దీనివల్లే ఈ సమస్య వస్తుంది. ఈ బిల్లు ఇన్ని లోపాలతో ఎందుకు ఉండాలి? కనీసం సవరించుకునేవిధంగా కూడ లేదు. ఆరోజు టంగుటూరి ప్రకాశం పంతులు ఆరోజు చేసిన లిస్టుకు, ఈరోజు కిరణ్‌కుమార్ రెడ్డి లిస్టుకు ఎటువంటి తేడా లేదు. కాబట్టి 371(డి)ని–ఆర్టికల్4 ప్రకారం రెండు రాష్ట్రాలలో ఉంటుంది అని బిల్లులో ఉంటుంది అని బిల్లులో చెప్పాల్సి ఉంది కానీ చెప్పలేదు. కామన్ కేపిటల్ రాజ్యాంగం ప్రకారం వర్తించదు.తెలంగాణ క్యేబినెట్ ఉండగా గవర్నర్ సలహాదారులు ఎందుకు ఉంటారు? ఇవి రాజ్యాంగం ప్రకారం చెల్లదు. కాబట్టి కేబినెట్ నిర్ణయాలను గవర్నర్ ఏవిధంగా డామినేట్ చేస్తారు? అది కేవలం రాష్ట్రపతి పాలనలో మాత్రమే వర్తిస్తుంది. ప్రస్తుతం ఈ బిల్లు రాజ్యసభలో ఎందుకు పెడుతున్నారు, కాలం గడపడానికి రాజ్యసభలో చాలా ప్రాధాన్యం ఉన్న బిల్లులే ఆగిపోయాయి. కాబట్టి ఇది చాలా ద్రోహపూరిత కార్యక్రమం. ఇంత ఆందోళనలు చెందేవిధంగా దీన్ని చెయ్యడం చాలా దుర్మార్గ విషయం కాబట్టి తెలంగాణ ప్రజలు చాలా అప్రమత్తంగా ఉండాలి అని వక్తలు పేర్కొన్నారు.

**బోనకుర్తి సోమేశ్వర్**

**కో–ఆర్డినేటర్, టిఆర్‌సి**